ప్రజాస్వరం
PRAJASWARAM తెలుగు దినపత్రిక
Bullet Edition
శనివారం 16 నవంబరు 2024 www.prajaaswaramdaily.com 2 pm

రూ.150 కోట్లతో ప్రతీ నియోజకవర్గానికి

# ఇంటిగ్రేటెడ్ స్కూల్, కాలేజీ



**విద్యకు సర్కారు పెద్దపీట**
**కార్పొరేట్ కు దీటుగా బోధన**
**మంత్రి పొంగులేటి**

నిర్మల్: రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నిర్మల్ జిల్లాలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రైవేట్ కార్పొరేట్ కాలేజీలకు దీటుగా ప్రభుత్వ కాలేజీలను ఏర్పాటు చేస్తామన్నారు. సుమారు రూ.125 కోట్ల నుంచి రూ.150 కోట్లతో పేద పిల్లలకు ప్రతి నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, కాలేజీలు ఏర్పాటు చేస్తామని శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

విచారణకు మాజీ ఎమ్మెల్యే

# జైపాల్ యాదవ్

## ఫోన్ ట్యాపింగ్ కేసులో నోటీసులు

**స్టేట్ మెంట్ రికార్డు చేయనున్న పోలీసులు**



హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ విచారణకు హాజరయ్యారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆయనకు ఇటీవల పోలీసులు నోటీసులు అందజేశారు. ఇప్పటికే ఈ కేసులో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను పోలీసులు విచారించారు. ఇప్పటికే అరెస్ట్ అయిన నలుగురి ఫోన్లను పోలీసులు విశ్లేషించారు. నిందితుల ఫోన్ల డేటా ఆధారంగా రాజకీయ నేతలకు నోటీసులు ఇస్తున్నారు. జూబ్లీహిల్స్ ఏసీపీ ఆయన్ను విచారిస్తున్నారు. జైపాల్ యాదవ్ స్టేట్ మెంట్‌ను పోలీసులు రికార్డ్ చేయనున్నారు.

లగచర్ల ఘటన

## పోలీసుల అదుపులో 10 మంది

వికారాబాద్: లగచర్లలో అధికారులపై దాడి కేసు దర్యాప్తును పోలీసులు ముమ్మరం చేశారు. తాజాగా మరో 10 మందిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. వీరిని పరిగి పోలీసు స్టేషన్‌కు తరలించారు. వైద్య పరీక్షల అనంతరం కోర్టులో హాజరుపరచనున్నారు. ఈ కేసులో ఇప్పటికే 17 మందిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి చర్లపల్లి జైలులో ఉన్నారు, మిగతా 16 మందిని పరిగి నుంచి సంగారెడ్డి జైలుకు తరలించారు. మరోవైపు లగచర్ల ఘటనపై వికారాబాద్ జిల్లా పోలీసు కార్యాలయంలో డీజీ మహేశ్ భగవత్ వివరాలు సేకరిస్తున్నారు. లగచర్లతో పాటు పరిసర గ్రామాల్లో పరిస్థితిపై ఆరా తీస్తున్నారు. పరారీలో ఉన్నవారి కోసం పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నారు.




మరో 10 మంది నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే పట్నం నరేంద్‌రెడ్డితో సహా మొత్తం 21 మందికి రిమాండ్ విదించారు.

## యూపీలో ఘోర రోడ్డు ప్రమాదం

**ఏడుగురు అక్కడికక్కడే మృతి**
**బిజ్నోర్ లో ఘటన**

లక్నో: ఉత్తరప్రదేశ్‌లోని బిజ్నోర్లో జరిగిన రోడ్డు ప్రమాదంలో నవ దంపతులతో సహా ఏడుగురు మృతిచెందారు. వెనుక నుంచి వేగంగా వచ్చిన కారు ఓవర్ టేకింగ్ చేస్తున్న సమయంలో ఆటోను ఢీకొంది. కారు ఢీకొన్న తర్వాత సమీపంలో ఉన్న విద్యుత్త స్తంభాన్ని సైతం ఆటో ఢీకొట్టింది. శనివారం తెల్లవారుజామున రెండు గంటలకు ఈ ప్రమాదం జరిగింది. డెహ్రాడూన్‌నైనిటాల్ హైవేపై కారు వేగంగా ఢీకొట్టడంతో.. ఆటోలో ఉన్న ప్రయాణికులు ఒక్కసారిగా కిందపడి ఆరుగురు అక్కడిక్కడే మృతి చెందారు. డ్రైవర్ అజాబ్ సింగ్ ను ఆస్పత్రిని తీసుకెళ్తుండగా అతను ప్రాణాలు కోల్పోయాడు. కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు గాయపడ్డారు. మృతదేహాలను పోస్టుమార్టమ్‌కు పంపినట్లు ఎస్పీ అభిషేక్ తెలిపారు.




శంషాబాద్ ఎయిర్ పోర్టులో

# బాంబు కలకలం

ఐసోలేషన్ వార్డుకు ఫ్లైట్ తరలింపు

చెక్ చేస్తున్న అధికారులు

హైదరాబాద్ : శంషాబాద్ ఎయిర్‌పోర్ట్లు బాంబు కలకలం రేపింది. విమానం గేటు దగ్గరికి రాగానే బాంబు ఉందని ప్రయాణికుడు అలజడి సృష్టించాడు. దీంతో అప్రమత్తమైన సీఐఎస్ఎఫ్ అధికారులు .. ఫ్లైట్ ను ఐసోలేషన్ వార్డుకు తరలించి చెక్ చేస్తున్నారు. హైదరాబాద్ నుంచి బ్యాంకాక్ వెళ్లాల్సి ఉంది. విమానంలో 136 మంది ప్రయాణికులు ఉన్నారు.



# ఉత్తరప్రదేశ్ మెడికల్ కాలేజీలో అగ్ని ప్రమాదం



**లక్ష్మీ బాయి హాస్పిటల్ లో మంటలు**
**10 మంది శిశువులు సజీవదహనం**
**16 మందికి గాయాలు**

లక్నో : ఉత్తరప్రదేశ్‌లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. శుక్రవారం రాత్రి పదిన్నర గంటల నుంచి పదకొండున్నర మధ్యలో చిన్నపిల్లల నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ వార్డులో మంటలు ఒక్కసారిగా చెలరేగాయి. ఈ ప్రమాదంలో పది మంది శిశువులు సజీవ దహనమయ్యారు. 16 మందికి గాయాలయ్యాయి. ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో ఆసుపత్రిలోని రోగులు, సిబ్బంది భయాందోళనకు గురయ్యారు. ప్రాణాలు రక్షించుకునేందుకు బయటకు పరుగులు తీయగా.. స్వల్ప తొక్కిసలాట చోటు చేసుకుంది. ప్రమాద విషయం తెలుసుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. వార్డు తలుపులు, కిటికీలు పగులగొట్టి 37మంది చిన్నారులను బయటకు తీశారు. ఘటన జరిగిన సమయంలో ఆసుపత్రిలో 47 మంది చిన్నారులు ఉన్నట్లు తెలుస్తోంది.

# కేటీఆర్ సమక్షంలో చేరికలు

హైదరాబాద్ : రాజేంద్రనగర్ నియోజకవర్గానికి చెందిన పలువురు వివిధ పార్టీలకు చెందిన నేతలు బీఆర్ఎస్లో చేరారు. తెలంగాణభవన్ లో కేటీఆర్ వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. నేతలు, యువత పార్టీ పట్ల ఆకర్షితులై చేరుతున్నట్లు తెలుస్తోంది.

